VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

70|513

* * * * 6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 302 A

విశాలాంధ్ర పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28.00	30.00
ఆరు మాసాలు	14.00	15.00
మూడు మాసాలు	7.00	7.75
ఒక మాసం	2.40	2.60

విశాలాంధ్ర

విజయవాడ | 13-9-1963 • శుక్రవారం | సంపుటి 13 సంచిక 168


స్త్రీలకు అవసరమైన అన్నిరకములు
చీరెలకు ఖ్యాతిగాంచిన
యాజేటి
రామమోహనరావు
బళ్ళిలావువారి రండి!
ఫోన్ 322 మెయిన్‌బజారు::విజయవాడ.

ప్రభుత్వ విధానాలపట్ల ప్రజల ఆగ్రహానికి మహా విజ్ఞాపన చిహ్నం

ఢిల్లీ పత్రికాగోష్ఠిలో భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే విస్పష్ట ప్రకటన

రష్యాభూభాగంలో చైనీయుల అసభ్యకర ప్రవర్తన

ప్రావ్దా ఇజ్వెస్తియాలలో ప్రత్యక్ష సాక్షుల కథనాల ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 11

సోవియటు భూభాగం లోపల వున్న ఒక రైలు స్టేషనులో, ఆడవాళ్ళ ఎదుట అమర్యాదకరంగా ప్రవర్తించిన కొంతమంది చైనా పౌరుల వ్యవహారం గూర్చి సోవియటు ప్రజలు తీవ్ర అసంతృప్తి ప్రకటిస్తున్నారు.

సెప్టెంబరు 7 వ తేదీన సోవియట్ యూనియన్‌లోకి సోవియట్ వ్యతిరేక సాహిత్యాన్ని దొంగతనంగా తేవటానికి ప్రయత్నిస్తూ పట్టుబడిన ఈ చైనా పౌరుల అమర్యాదకర ప్రవర్తన రాజకీయ సిద్ధాంత విభేదాలన్నింటికన్న ఆ రెండు దేశాల మధ్య సంబంధాలకు ఎక్కువ నష్టం కలిగిస్తుందని భావిస్తున్నారు.

ఈ పని ఒక "పథకం" వేసుకొని చేసినదని, అందుచేత మరింత అసభ్యకరమని ప్రావ్దా, ఇజ్వెస్తియాలు ఈ రెండు రోజులనుంచి పేర్కొంటున్నాయి.

నిన్నటి రోజున నాప్కీ స్టేషనులో చైనీయుల ప్రవర్తనను ప్రత్యక్షంగా చూసిన ఒక సోవియట్ స్లీపర్ మహిళ తన సాక్ష్యాన్ని ఇజ్వెస్తియాకు ఇచ్చింది. వార్తలివ్వడంలో ఎంతో జాగ్రత్త వహించే ఇజ్వెస్తియా ఈ వార్తను ప్రకటించడంవలన ఈ ఘటన ఎంత తీవ్రమో ఊహించవచ్చును.

ఈ ప్రత్యక్ష సాక్షి దేగాక, యితర ప్రత్యక్ష సాక్షుల కథనాలనుకూడా ఇజ్వెస్తియా ప్రచురించింది.

సోవియటులోనికి చైనా పౌరులు సోవియటు వ్యతిరేక సాహిత్యాన్ని దొంగతనంగా ప్రవేశపెట్టడానికి చేసిన ప్రయత్నాలనూ, ఆ ప్రయత్నంలో పట్టుబడి నానా చేసిన రౌడీ-గుండాగిరి పనులనూ అసమ్మతి తెలుపుతూ మాస్కోలోని చైనా రాయబార కార్యాలయానికి సోవియట్ ప్రభుత్వం పంపిన లేఖను నిన్న పుదయం ప్రచురించాక ఈ వార్తలన్నీ ప్రచురించారు.

ప్రావ్దా కూడ నేడు మరికొన్ని ప్రత్యక్ష కథనాలను ప్రకటించింది. మంగోలియానుంచి వస్తున్న ఒక యాత్రికుని కథనం ఇది:

"నేను ఉలాన్-బటోర్ నుంచి మాస్కో వెడుతున్నాను. అక్కడ నేను చదువుకొంటున్నాను. సోవియటు యూనియను ఎడా, సోవియటు ప్రజలయెడా మాకున్న అభిమానాన్ని ధ్వంసం చెయ్యాలని చైనీయ పౌరులు కోరుకుంటే అది అసలు అదెన్నటికీ జరగదు."

చైనీయులు పోటుగానూ, అసభ్యకరంగానూ ప్రవర్తించారని ఒక పోలిష్ ప్రయాణీకురాలు అంది. కిటికీలలోనుంచి, రైలులోని రేడియోలోనూ వారు సోవియటు వ్యతిరేక నినాదాలనిచ్చారు.

తిమ్మందరిని మరో సోవియటు రైలులో వెళ్ళుతున్న తర్వాత ప్రాణం కుదుటపడిందని ఆమె చెప్పింది.

"సామాన్యమైన మానవమర్యాదను కూడా పాటించకుండా చైనీయులు అసభ్యకరంగా ప్రవర్తించారని ప్రయాణీకులందరూ చెప్పారు. ఆ ప్రవర్తన దారికే అవమానకరం అన్నారు.

మెట్టూర్ డామ్‌కోసం లెనిన్‌గ్రాడ్‌లో పెద్ద టర్బైన్‌నిర్మాణం

మాస్కో, సెప్టెంబరు 10

మద్రాసు రాష్ట్రంలోని మెట్టూరు డామ్ వద్దనున్న జల విద్యుత్కేంద్రం కై అవసరమైన లెనిన్‌గ్రాడ్ ఫ్యాక్టరీలో తయారయిన టర్బైన్ని ఒడెస్సా రేవుకి చేర్చేందుకు 25 రైలు పెట్టెలను ఉపయోగిస్తున్నారు. ఒడెస్సానుండి దానిని మద్రాసుకు చేర్చుతారు. ఇది 50 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదు. మెట్టూరు డామ్ కోసం ఇటువంటివి మరో మూడు ఇదివరకే తయారయ్యాయి.

నెహ్రూతో జివికోవ్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

బల్గేరియా ప్రధాని టోడోర్ జివికోవ్ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని అరగంటసేపు సంప్రదింపులు జరిపారు.

ఈ సంప్రదింపులలో విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దినేష్ సింగ్

కూడా పాల్గొన్నారు. అంతకు ముందు జివికోవ్ ప్రధాని ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఆవిందుకు శ్రీ టి.టి. కృష్ణమాచారి, మనుభాయిషా, జగ్జీవన్‌రామ్, హుమాయూన్ కబీర్ లుకూడా హాజరయ్యారు.

తరువాత జివికోవ్ ఆగ్రా వెళ్ళారు. ఢిల్లీనుండి తిరిగి స్వదేశానికి వెళ్ళేముందు రేపు జివికోవ్ మనుభాయిషాతో సంప్రదింపులు జరుపుతారు.

నవంబరు 6న గుంటూరు మునిసిపల్ ఎన్నికలు

గుంటూరు సెప్టెంబరు 12

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్‌కు నవంబరు 6 న ఎన్నికలు జరుగుతాయని రూఢిగా తెలుస్తున్నది. నామినేషన్లు అక్టోబరు 9, 11, 13 తేదీలలో స్వీకరిస్తారని కూడా తెలుస్తున్నది.

గత మూడేండ్లుగా మునిసిపల్ కౌన్సిలు పని చేయుటంలేదు. (వి. ని.)

22 వన్నెల నగలకు త్వరలో అనుమతి?

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

స్వర్ణకారులు ఇదివరకు వలె 22 వన్నె బంగారంతో నగలు తయారు చేసుకోడానికి అనుమతించే విషయమై ప్రభుత్వం తప్పక ఆలోచిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి నేడు లోకసభలో కమ్యూనిస్టుసభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానం యిస్తూ తెలియజేశారు.

(శ్రీమతి రేణూచక్రవర్తి: (కమ్యూ) ఒక వ్యక్తివద్ద ఉండవలసిన మేలిమి బంగారానికి ఒక పరిమితిని విధిస్తారా? 22 వన్నె బంగారంలో నగలు తయారు చేసుకోడానికి స్వర్ణకారులకు అనుమతి యిస్తారా?

(శ్రీ కృష్ణమాచారి సభ్యులు చేసిన సూచనలను తప్పక పరిశీలిస్తాను.

అంతకుముందు ఆర్థికమంత్రి స్వర్ణకారులు పడుతున్న యిబ్బందులను తొలగించడానికి తీసుకున్న చర్యలను వివరించారు. బంగారం కంట్రోలు ఉత్తర్వు ఏ విధంగా అమలు జరుగుతున్నదో పూర్తి సమాచారం సావధానంగా సేకరిస్తున్నాం. ఈ వారాంతంలోగా పూర్తి సమాచారం అందుతుంది. ఇంతవరకు స్వర్ణకారుల సహాయం నిమిత్తం రు 1 కోటి 18 లక్షలను రాష్ట్ర ప్రభుత్వాలకిచ్చాం.



"గొంతులో, వాయిస్ ఆఫ్ అమెరికా వ్రణం, శరీరంలో బొకారో ఇనుము కొరత..." (బ్లిట్జ్ నుండి)

ఢిల్లీలో మహా విజ్ఞాపన యాత్రా సంరంభం

దూర రాష్ట్రాలనుండి ప్రతినిధుల రాక

ఇప్పటికి 97½ లక్షల సంతకాలుగల పత్రాలు ఢిల్లీ చేరినట్లు పార్టీ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలనుండి మహా విజ్ఞాపన యాత్రికులు ఢిల్లీ చేరుకోవటం ప్రారంభం కావటంతో మహావిజ్ఞాపన యాత్రా సంరంభం ఢిల్లీ వీధులలో కన్పిస్తున్నది.

ఇప్పటికి 97½ లక్షల సంతకాలుగల పత్రాలు ఢిల్లీ చేరాయని, ఢిల్లీ యేతర రాష్ట్రాలవారికి వసతి సౌకర్యాలు పూర్తయ్యాయని పార్టీ ప్రతినిధి తెలియజేశారు.

సెప్టెంబరు 13వ తేదీన ఢిల్లీలో జరిగే మహాయాత్రలో పాల్గొనేందుకు దూర రాష్ట్రాలనుండి వాలంటీర్లు రావటం ప్రారంభం కావటంతో అప్పుడే మహాయాత్ర సంరంభం వాతావరణం ఏర్పడింది. ఢిల్లీ రైల్వే స్టేషన్లో దూర రాష్ట్రాలనుండి వస్తున్న యాత్రికులకు స్వాగతం ఇచ్చేందుకు వాలంటీర్ల ఏర్పాటు జరిగింది. దండలు వేసి, ఎర్ర బ్యాడ్జీలు ధరించిన ప్రతినిధుల రాక ప్రారంభం కావటంతో ఢిల్లీలో జరిగే మహాయాత్ర దృశ్యాన్ని గురించి నగర వాసులు, అధికంగా నగరం చూడవచ్చినవారు అప్పుడే ప్రదర్శన ఎలా వుంటుందో అని ఊహిస్తున్నారు.

అంతర్ రాష్ట్ర విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు జరిగే తల్కటోరా గార్డెన్స్‌లో ఇతర రాష్ట్రాలనుండి వచ్చే ప్రతినిధులకు 250 (డేరాలు) ఏర్పాటు చేశారు. పంజాబు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మినహా ఢిల్లీ యేతర రాష్ట్రాల నుండి వచ్చే 10 వేలమందికి ఇవి బసగా ఉపయోగిస్తాయి.

ఎర్ర జెండాలతోనూ, తోరణాలతోనూ, బ్యానర్లతోనూ ఢిల్లీ నగర వీధుల అలంకరణ త్వరత్వరగా సాగిపోతున్నది. "ధరలను తగ్గించాలి, నిర్బంధ పొదుపు పథకం రద్దు కావాలి, ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని, హోల్‌సేల్ ధాన్య వ్యాపారాన్ని జాతీయం చేయాలి, బంగారం కంట్రోలు ఆర్డర్ రద్దు కావాలి, అధికధరలకు అడ్డుకట్ట వెయ్యాలి, అధికపన్నులు రద్దు చేయాలి" అనే నినాదాలు వ్రాసిన ప్లేకార్డులు సిద్ధం చేయబడ్డాయి. ఊరేగింపులో ప్రదర్శించే బ్యానర్లు, జెండాలు సిద్ధం చేయబడ్డాయి.

ఢిల్లీ శివారుల రాష్ట్రాలనుండి 10 వేలమందికి పైగా ప్రదర్శకులు వస్తారని పార్టీ ప్రతినిధి పత్రికలవారికి తెలియజేశారు.

రామలీలా మైదానంనుండి బయలుదేరే బ్రహ్మాండమైన ఊరేగింపులో లక్షమందికి పైగా ప్రజలు పాల్గొంటారని ఆయన అన్నారు.

ఢిల్లీ చరిత్రలో ఎన్నడూ కనీవిని ఎరుగని ఈ మహాయాత్ర రామలీలా మైదానం నుండి బయలుదేరి, మింటో రోడ్డు, కన్నాట్ ప్లేస్ ప్రాంతం మీదుగా, పార్లమెంటు రోడ్డు వైపుకు సాగుతుందని ఆయన చెప్పారు.

13వ తేదీ ఉదయం 12 గంటలకు ఊరేగింపు రామలీలా మైదానం నుండి బయలుదేరుతుంది. 5 గంటల వరకు ఊరేగింపు సాగుతుంది.

పార్లమెంటుకు మహావిజ్ఞాపన పత్రాలను సమర్పించిన తరువాత జరిగే సభలో కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు ఉపన్యసిస్తారు.

ఊరేగింపు సుగమంగా సాగేందుకు కవలసిన ఏర్పాట్లు చేయుటానికి ట్రాఫిక్ అధికారులు అంగీకరించారు.

మహావిజ్ఞాపన పత్రాన్ని లోక్‌సభలో కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్, తదితరులు లోక్‌సభ స్పీకరుకు అందజేస్తారు.

70 రైల్వే మణుగుల బరువు

70 రైల్వే మణుగుల బరువున్న మహావిజ్ఞాపన పత్రాలను 15 కార్లపై పార్లమెంటువద్దకు తీసుకు వెళతారు. అక్కడనుండి వాటిని కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు సభ్యులు లోపలకు తీసుకు వెళతారు.

97½ లక్షల సంతకాలు

ఇప్పటికి కేంద్రపార్టీ కార్యాలయానికి అందిన లెక్కలను బట్టి 97½ లక్షల సంతకాలు పూర్తయినట్లు పార్టీ ప్రతినిధి తెలియజేశారు. అయితే ఇంకా పూర్తివివరాలు చేరలేదు.

జనసంఘ విషప్రచారం

మహావిజ్ఞాపన యాత్రకు వ్యతిరేకంగా జనసంఘ్ వంటి అభివృద్ధినిరోధక పార్టీలు విషప్రచారం ప్రారంభించాయి. కార్మికులను ప్రదర్శనలో పాల్గొనవద్దని ప్రచారం చేస్తున్నారు. ఈ యాత్రకు వ్యతిరేకంగా నగరమంతటా పోస్టర్లు అంటించారు.

అభివృద్ధినిరోధకులు చేస్తున్న ఈ ప్రచారం హాస్యాస్పదం, సామాన్య ప్రజలు అందరూ దీనిని ఆదరిస్తున్నారు. దానికి ఒకరకంగా ఉపయోగపడింది.

ఢిల్లీకి చెందిన 25 వేల మంది కార్మికులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారు.

ప్రజల కోర్కెలను తీర్చేందుకు ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ప్రభుత్వ ఆర్థిక విధానాలపట్ల ప్రజల ఆగ్రహానికి మహావిజ్ఞాపన తార్కాణమని, ప్రజావాంఛల కిది ప్రతిబింబమని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీడాంగే నేడిక్కడ ఒకపత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు. "ప్రభుత్వం ఈ కోర్కెలను తీర్చేందుకు సత్వర చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను" అని, ఇప్పటికే ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకుంటున్నదనేందుకు ఆధారాలున్నాయి అని కూడా శ్రీ డాంగే తెలియజేశారు.

శ్రీ డాంగే తన గోష్ఠిలో ఇంకా ఇలా అన్నారు:

"వివిధ రాజకీయాభిప్రాయాలుగల ప్రజలు మహావిజ్ఞాపనపై సంతకాలు చేశారు. ప్రభుత్వ విధానాలపై భ్రమలు తొలగిన, అన్నివర్గాలకి చెందిన ప్రజలు మాత్రమే ఈ పత్రంపై సంతకం చేశారు. ఇలాంటి ఒక కోటి సంతకాలను సేకరించగలగటం ఏ పార్టీకైనా గొప్ప విజయమే. ఈ మహావిజ్ఞాపన ప్రదర్శనకు ప్రభుత్వం ఎట్టి ఆటంకమూ కలిగించదని నేను ఆశిస్తున్నాను" అని శ్రీ డాంగే అన్నారు.

శ్రీ డాంగే ఇంకా ఇలా అన్నారు:

"పన్నుల భారం తగ్గాలి, ధరలను తగ్గించాలని, నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దుచేయాలని, ఆర్థిక వ్యవస్థలో కీలకమైన బ్యాంకులు, తదితర సంస్థలను జాతీయం చేయాలని ఈ మహావిజ్ఞాపన కోరుతున్నది.

ఈ విజ్ఞాపనను లక్షమందికి పైగా ప్రజల ప్రదర్శనతో పార్లమెంటుకు సమర్పిస్తున్నాము. ఈ ఉద్యమం ఈ రూపం పొందినందుకు నాకెంతో సంతృప్తిగా ఉన్నది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపట్ల ప్రజల ఆగ్రహం మేము అనుకున్న దానికంటే దాదాపు రెండింతలున్నదని ఈ సంతకాలద్వారా గ్రహించాము" అని శ్రీ డాంగే అన్నారు.

కార్యకర్తల ప్రయాణం

అమరావతి, సెప్టెంబరు 11

మధ్యప్రదేశ్‌లోని అమరావతి జిల్లా నుండి కొంతమంది వాలంటీర్లు నేడు ఢిల్లీలో జరిగే మహావిజ్ఞాపన యాత్రలో పాల్గొనేందుకు బయలుదేరారు.

ఈ దళానికి కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు శ్రీ సుదామ్ దేశ్‌ముఖ్ నాయకత్వం వహిస్తారు.

ఈ జిల్లాలో మహావిజ్ఞాపనపత్రంపై 23 వేల సంతకాలు సేకరించినట్లు జిల్లా కమ్యూనిస్టు కార్యాలయ ప్రతినిధి విలేకరులకు తెలియజేశారు.

ఆహార సమస్యపై కలకత్తాలో ఆందోళన

450 మంది అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 11

ప్రభుత్వ ఆహార విధానానికి వ్యతిరేకంగా ఇక్కడ సాగుతున్న ఆందోళన సందర్భంలో నేడు 450 మంది అరెస్టయ్యారు. ఇందులో ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ సుధీర్‌దాస్ కూడా అరెస్టయ్యారు. ప్రదర్శకులు 144 వ సెక్షన్ ఉల్లంఘించి రాజభవన్ వద్దకు ఊరేగింపుగా వచ్చి ధరలను తగ్గించాలనీ, రక్షణ కృషిని పెంపొందించాలని నినాదాలిచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ప్ర. సో. పార్టీ ఆగస్టు 21 న ఆరంభించింది.

బంగారు కంట్రోలు బోర్డు త్వరలో రద్దు

ఉన్నతాధికార కమిటీ ఈ విషయాన్ని పరిశీలించుతున్నట్లు వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

బంగారం, కంట్రోలు బోర్డు నిర్వహించవలసినపని ముగిసింది కనుక ఈ బోర్డును రద్దుచేసే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారకమిటీ పరిశీలించుతున్నట్లు తెలుస్తోంది.

ఈ ఉన్నతాధికార కమిటీ, బంగారు కంట్రోలు ఉత్తర్వు ఏ విధంగా అమలు జరుగుతుందో పరిశీలిస్తుంది. కనుక నిక్కడ సమావేశమైన కంట్రోలుబోర్డు ఎట్టి నిర్ణయమూ చేయలేదు. సమావేశం చాలా అనిశ్చిత వాతావరణంలో జరిగింది. స్వర్ణకార్మికులకు లైసెన్సులు యిచ్చే విషయాన్ని, ఇంకా ఇతర విషయాలను బోర్డు సమావేశం చర్చించవలసి ఉన్నప్పటికీ అటువంటి చర్చలు ఏం జరగలేదు.

బంగారం కంట్రోలుబోర్డు చేయవలసిన పనులు ఇంకా ఏమైనా మిగిలివుంటే, ఆర్థిక శాఖలో భాగంగా ఉన్న కేంద్ర ఎక్సైజ్ ఆఫీసరు ఆ పనులను అప్పగించవచ్చునని తెలుస్తోంది.

బంగారం కంట్రోలుబోర్డు అధ్యక్షుడు శ్రీ కోటక్ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిని కలుసుకొని బంగారం కంట్రోలు ఉత్తర్వు ఏ విధంగా పని చేస్తున్నదీ, దొంగరవాణా ఎంతవరకు అరికట్టింది నేడు వివరించారు.

ఢిల్లీ వెలుపలనుండి వచ్చే వాలంటీర్ల ప్రయాణం అయినట్లు కేంద్ర కార్యాలయానికి వార్తలందుతున్నాయి.

ఉత్తరప్రదేశ్, పంజాబు రాష్ట్రాల నుండి దళాలుగా బస్సులలో ప్రదర్శకులు బయలుదేరుతున్నారు. ప్రధానంగా ఈ రెండు రాష్ట్రాలనుండి 12వ తేదీన బయలుదేరుతారు.

ఆంధ్ర, కేరళ, తమిళ్‌నాడ్, అస్సాం రాష్ట్రాలనుండి అప్పుడే ప్రదర్శకులు వచ్చారు.

"పదవి లేదు! పాడు లేదుగావి! ఇక ఈ పిచ్చి ఆలోచన మాని, అధిక ధరలను వాటిని ఎదుర్కొనే విజ్ఞాపనపత్ర సమర్పణకు, ఢిల్లీ వెళ్ళినవాళ్ళను సమర్థించండి !"



ధూమపాన ఆచారం

విందులో ధూమపానం తగునా?

మర్యాదైన విందులయందు ధూమపానము తీనూరు నిషేధం కాదు. ప్రతిస్థానమందు సిగరెట్ గాని, బూడిదెపాత్రగాని వుంచబడిన యెడల మీరు నిరాటంకంగా ధూమపానం చేయవచ్చును. బూడిదె పాత్ర ఉంచబడనప్పుడున్ను. సిగరెట్లు అందరికి పంచబడనప్పుడున్ను మీ స్వంత సిగరెట్ ముట్టించకుండుట మంచి మర్యాద.

ధూమపానమునకు బహూకరింపుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

ఇండియా టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

విశాలాంధ్ర

మహా విజ్ఞాపన

కోటి సంతకాలతో, లక్షమంది ప్రజల ప్రదర్శనతో పార్లమెంటుకు వెడె మహావిజ్ఞాపన పత్రం సమర్పించబడ నున్నది.

గత మూడు నెలలుగా దేశ వ్యాపితంగా ఈ ఉద్యమానికి గొప్ప ప్రోత్సాహం, ప్రజాదరణ లభించాయి. సంతకాలు చేయించటంలోనూ, ప్రదర్శకులను సమీకరించుటలోనూ పెక్కు రాష్ట్రాలు తాము మొదట చేపట్టిన లక్ష్యాలను అధిగమించాయి.

10 లక్షల సంతకాలు చేయించాలని, 500మంది ప్రదర్శకులను సమీకరించాలని మొదట్లో నిర్ణయించుకున్న ఆంధ్రప్రదేశ్ 15 లక్షల సంతకాలను సేకరించింది. 550 మంది ప్రదర్శకులు ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్ళారు.

సంతకాల సేకరణతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఒక గొప్ప ప్రజా ఉద్యమంగా రూపొందిందనటానికి ఇదే తార్కాణం.

ఈ ఉద్యమ ఫలితాలు ఎలా ఉండబోతాయి? లక్ష్య సాధనలో ఈ ఉద్యమం ఎంత వరకు సఫలమౌతుంది అనే ప్రశ్నలు సహజంగానే ఎదురౌతున్నాయి.

ఈ ఉద్యమంతోనే ప్రభుత్వం తన అభివృద్ధి నిరోధక విధానాలను విసర్జిస్తుందని కాదు. ఒక మహోద్యమానికి ఇది ప్రథమ దశమాత్రమే. ఈ ప్రథమదశ జయప్రదమైన పిమ్మట, తర్వాత కార్యక్రమాల విషయం ఆలోచించవలసి ఉంటుంది.

కారణాలు ఏమైనా, ఈ మహోద్యమం పుంజుకుంటున్న కాలంలోనే, కేంద్రంలో, రాష్ట్రాలలో మంత్రులమార్పులు ప్రారంభమైనాయి. పాటిల్, మురార్జీలవంటి ఆర్గురు కేంద్ర మంత్రులు వైదొలిగారు. పెక్కు రాష్ట్రాలలో మంత్రివర్గాల మార్పులు జరుగనున్నాయి.

మంత్రులు మారినంత మాత్రాన విధానాలు మారనక్కరలేదని ఆర్థిక మంత్రి కృష్ణమాచారి ఇటీవలనే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీసమావేశంలో అన్నారు. కాని ఒక విషయం ఆయన గుర్తించటం లేదు.

కాంగ్రెసు పార్టీ అంతరంగిక తగాదాలు, సంక్షోభం ఫలితంగానే మంత్రుల మార్పులు జరుగుతున్నమాట నిజం.

కాగా, కాంగ్రెసు పార్టీ అంతరంగిక సంక్షోభానికి, దేశప్రజల ఆర్థిక సంక్షోభానికి సంబంధం లేదా?

అమ్రోహా, ఫరూకాబాద్, రాజకోట ఉప ఎన్నికలలో పొందిన పరాజయాల ఫలితంగా కాంగ్రెసు పార్టీ అంతరంగిక సంక్షోభం తీవ్రమైంది. కాంగ్రెసు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల దుష్ఫలితాలు, మితవాద మతవాద పార్టీలు ఆపరిస్థితిని ఉపయోగించుకోగలగటం, పై ఉప ఎన్నికలలో కాంగ్రెసు ఓటమికి కారణం.

కనుక పాలకవర్గపార్టీ అంతరంగిక సంక్షోభానికి, దేశార్థిక సంక్షోభానికి సన్నిహితసంబంధమున్నది.

ఈ విషయాన్ని గుర్తించనట్లు, కృష్ణమాచారి, నెహ్రూలవంటివారు బింకంగా ప్రకటనలు చేయవచ్చుగాక. ఆప్రకటనలు అసత్యమనివారికి సైతం తెలుసు. అనుభవందృష్ట్యా కొన్ని మార్పులు అవసరమనివారు అంగీకరించక తప్పటంలేదు.

ప్రతిష్ఠకై పాలకవర్గపార్టీ పడుతున్న ఈ పెనుగులాట ఎంతో కాలం సాగలేదు.

అయిదు ప్రధానమైన కోర్కెల సాధనకు మహావిజ్ఞాపనోద్యమం ప్రారంభమైంది.

జీవితావసర వస్తువుల ధరలు తగినంతగా తగ్గాలి.

నిర్బంధ డిపాజిట్ల పథకాన్ని రద్దుచేయాలి.

సామాన్య ప్రజలపైబడే ప్రత్యక్ష పరోక్ష పన్నుల భారాన్ని తగ్గించాలి.

బ్యాంకులు, విదేశీ వ్యాపారం, నూనె పరిశ్రమలను జాతీయం చేయాలి.

పరిపాలనా యంత్రాంగంలో అవినీతి, లంచగొండి తనాలను నిర్మూలించాలి.

నిర్బంధ పొదుపు పథకం, బంగారం కంట్రోలు ఉత్తర్వులపై, ఇటీవల దేశంలోని వివిధ వర్గాల ప్రజలలో తీవ్ర ఆందోళన ప్రారంభమైంది. పెక్కుమంది కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సభ్యులు, కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం నిర్బంధ డిపాజిట్లు పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతున్నారు.

నిర్బంధ డిపాజిట్ల పథకంలోనూ, బంగారు కంట్రోలు ఉత్తర్వులోనూ ఏవో కొద్దిపాటి మార్పులు చేయుటానికి మాత్రమే ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ చర్చలద్వారా వ్యక్తమౌతున్నది

ఏవో కొద్దిపాటి మార్పులతో సమస్య పరిష్కారమౌతుందని ప్రభుత్వ వర్గాలు భ్రమిస్తున్నాయి. ఈ భ్రమలను తొలగించ వలసిన బాధ్యత ప్రజా ఉద్యమంపైఉంది.

ఈ పథకంలో అవసరమైన మార్పులు చేయుటానికి ప్రభుత్వం సిద్ధమేనని. ఐతే ఒకసారి చేసిన నిర్ణయాన్ని అంత తేలికగా తిరుగదోడలేమని ప్రధాని నెహ్రూ చెప్పినట్లు తెలుస్తున్నది.

ఒక తప్పుడు విధానాన్ని చేపట్టినప్పుడు, ఆ విషయం ఆచరణలో అప్రతిష్ట పాలైనప్పుడు ప్రతిష్ఠకై పెనుగులాడక, దాని సమూలంగా విసర్జించటం ప్రజాస్వామిక ప్రభుత్వాల లక్షణమై ఉండాలి ప్రభుత్వ ప్రతిష్ఠకంటె పార్టీ ప్రతిష్ఠకంటె ప్రజా క్షేమం అతి ముఖ్యమైనది.

ఈ అంశాన్ని ప్రధాని నెహ్రూ, ఆర్థికమంత్రి కృష్ణమాచారిగారలు ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది,

పైరెండు అప్రతిష్ఠాకరమైన పథకాలను విసర్జించటంతో పాటు, వనరుల సేకరణకై బ్యాంకులు, నూనె పరిశ్రమ, విదేశీ వ్యాపారాలను జాతీయంచేయుటం అత్యావసరం.

బ్యాంకులను జాతీయం చేయాలని, దేశంలోని వివిధ పార్టీలకు చెందినవారు కోరుతున్నారు. కాంగ్రెసు పార్టీకి సన్నిహితంగా ఉండే పెక్కు పత్రికలుసైతం ఈ కోర్కెను వెలిబుచ్చాయి.

ఏటా 1500 కోట్ల వ్యాపారంపై అజమాయిషీచేస్తూ, ప్రైవేటు బ్యాంకింగ్ పరిశ్రమ ధరలస్థిరీకరణ చర్యలను అడుగడుగునా ధ్వంసం చేస్తున్నది. ఆహారధాన్యాలధరలను సమర్థవంతంగా అదుపులో పెట్టాలంటే. బ్యాంకులను జాతీయం చేయుటం అత్యవసరమైన తక్షణ చర్య.

ప్రైవేటు బ్యాంకులు చేస్తున్న మోసాలను, వివియన్‌బోసు విచారణ కమిటీ వెల్లడిచేసింది. బ్యాంకింగ్ పరిశ్రమలో హెచ్చుభాగం అయిదారు గుత్తపెట్టుబడిదారీ కుటుంబాలచేతులలో ఉన్నది. బ్యాంకులద్వారా వీరు, జనపనార, పంచదార, ఉక్కు మొదలైన పరిశ్రమలపై కూడా పెత్తనం చలాయిస్తున్నారు.

47 కోట్ల మొత్తాన్ని నష్టపరిహారంగా ఇచ్చి, 1500 కోట్ల వ్యాపారంపై, జాతీయార్థిక విధానంలో అతి కీలకమైన రంగంపై ఆధిపత్యం సంపాదించటానికి వీలుండగా, ఈ మార్గాన్ని ప్రభుత్వం చేపట్ట నిరాకరిస్తున్నదంటె, ప్రభుత్వంపై గుత్త పెట్టుబడిదారీ వర్గాల పట్టు ప్రబలంగా ఉండటమే అందుకు కారణం.

ప్రైవేటు నూనె పరిశ్రమ అంతా విదేశీ కంపెనీల చేతులలో ఉంది. బర్మాషెల్, స్టాండర్డ్ వాక్యూం, కాల్టెక్స్ వంటి మూడు విదేశీ కంపెనీలు ఈనాటికీ ఈ పరిశ్రమపై అధికారం కలిగి ఉన్నాయి. ఈ మూడు కంపెనీలు 1955-61 సంవత్సరాలమధ్య సుమారు 84 కోట్ల రూపాయలు లాభం పొందాయి. ఈ ధనమంతా విదేశాలకు ప్రవహిస్తున్నది.

దేశంలోని కిరోసిన్, సరుకుల ధరలను వీరు విపరీతంగా పెంచుతున్నారు. ప్రభుత్వ రంగంలో నూనె పరిశ్రమను అభివృద్ధిచేయాలనే విధానాన్ని ప్రభుత్వం చేపట్టి, సోవియట్, రుమేనియావంటి సోషలిస్టు దేశాల సాయంతో, దేశంలో నూనె గనులను కనుగొని. నున్మతి, బరౌని, కసాలీ వంటి నూనె శుద్ధి కర్మాగారాలను స్థాపిస్తూ విదేశీ కంపెనీల పట్టు కొంత తగ్గించగలిగింది. కాని ఇది చాలదు. నూనె పరిశ్రమను యావతు జాతీయం చేయవలసిన అవసరం నేడేర్పడ్డది.

ఎగుమతి దిగుమతి వ్యాపారం ప్రైవేటు వ్యక్తుల చేతులలో ఉండటం వల అనేక అనర్థాలు దాపురిస్తున్నాయి.

దేశానికి అత్యవసరమైన సరుకులను వారు దిగుమతి చేసి తమ లాభాలను కలుపుకుని హెచ్చు ధరలకు ప్రజలకు అంటగడుతున్నారు. సేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఏర్పడకముందు ఛిలీనుండి దిగుమతి అయ్యే నత్రజని ఎరువు టన్ను ధర 21 పౌనులు. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ దిగుమతి వ్యాపారంలోకి ప్రవేశించిన తరువాత ఈ ధర 17 పౌనులకు తగ్గింది.

దిగుమతులకు హెచ్చు ధరలు చెల్లించవలసి రావటంతో పాటు మన సరుకులను తక్కువధరలకు విదేశాలకు ఎగుమతి చేయుటం కూడా జరుగుతున్నది. ఎగుమతి లైసెన్సులకు వందలాది వ్యాపారస్థులు ఎగబడి, కారుచౌక ధరకు విలువైన ముడి సరుకులను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు,

ఏటా మనం రు 1000 కోట్ల విలువైన సరుకులను దిగుమతి చేసుకుంటున్నాము రు 600 కోట్ల విలువైన సరుకులను ఎగుమతి చేస్తున్నాము. ఈ రు 1600 కోట్ల వ్యాపారంలో, వ్యాపారసులు పొందే లాభాల సంగతి అలాఉంచి, ప్రభుత్వం కన్ను గప్పిచేసే మోసాలకు అంతులేదు.

ఎగుమతి సరుకుల విలువను తక్కువ లెక్కకట్టి దిగుమతి సరుకుల విలువను ఎక్కువ లెక్కకట్టి విదేశీమారక ద్రవ్యాన్ని రహస్యంగా నిల్వచేయుటం. ప్రైవేటువ్యాపారస్తులకు చాలా కాలంగా అలవాటైపోయింది ఈ మోసపు చర్యల వల్ల ఏటా వందకోట్ల రూపాయలు నష్టం వస్తున్నదని ప్రముఖ ఆర్థికవేత్త శ్రీ ఎస్. సి. రాయ్ ఇటీవలనే ప్రకటించారు. ఈ మోసాలను అరికట్టినట్లయితే, ప్రణాళికల అభివృద్ధికై, విదేశీ ఋణాలకు ఎగబడవలసిన అవసరమే ఉండేది కాదని కూడా ఆయన తెలియజేస్తున్నారు.

బ్యాంకులు, విదేశీ వ్యాపారం, నూనె పరిశ్రమ ప్రైవేటు పెట్టుబడిదారుల చేతులలో ఉండటం వలన దేశ ఆర్థిక విధానం ఎలా ఛిన్నాభిన్నమై పోతున్నదో ఈ వివరాలు స్పష్టం చేస్తున్నాయి.

వీటికితోడు, ప్రభుత్వ వర్గాలలోని అవినీతివలన, ధనికవర్గాల పన్నుల ఎగవేత విపరీతంగా సాగుతున్నది. ఈ విధంగా ప్రభుత్వం ఏటా 200 కోట్లు నష్టపడుతున్నదని బ్రిటిష్ ఆర్థికవేత్త కాల్డార్ స్పష్టం చేసి ఉన్నారు.

కనుక, దేశ ఆర్థిక విధానాన్ని. నేటి సంక్షోభంనుండి తొలగించటానికి, ప్రణాళికలకు వనరులు సంపాదించటానికి పైమూడు చర్యలు అత్యవసరం. ఈ చర్యలను తీసుకున్నట్లయితే, ప్రజలపై ప్రత్యక్ష పరోక్ష పన్నుల భారాన్ని తగ్గించవచ్చు. ధరలను అదుపులో పెట్టవచ్చు.

ఈ అంశాలు కేంద్రప్రభుత్వానికి తెలియవా? ఇరుగుపొరుగు దేశాలైన బర్మా, సింహళం, ఐక్య అరబ్ రిపబ్లిక్ వంటి దేశాలు తీసుకుంటున్న గుత్త పెట్టుబడిదారీ వర్గ వ్యతిరేక చర్యలను వారు గమనించటం లేదా? సోషలిసు సమాజస్థాపన తమ లక్ష్యమని ఒకవైపున చెప్పుకుంటూ ఈ కనీస చర్యలను కూడా తీసుకోక పోవటం ప్రజలను మోసం చేయటమేనని వారు గుర్తించలేరా?

తెలుసు. కాని, గుత్త పెట్టుబడిదారీ వర్గాల పట్టుకు, ప్రభావానికి లోనై, కేంద్ర ప్రభుత్వం అనుక్షణమూ తటపటాయిస్తున్నది వెనకాడుతున్నది. తాము ప్రకటించుకున్న లక్ష్యాలకు పూర్తిగా విరుద్ధమైన విధానాలనుఅనుసరిస్తున్నది

ఈ గుత్త పెట్టుబడిదారీ వర్గాల పట్టును వదలించి, ఆహార ఆర్థికాది రంగాలలో అభివృద్ధి నిరోధక విధానాలను ఓడించటం ప్రజల కర్తవ్యం. అందుకొరకు మహోద్యమం అవసరం. ఈ మహోద్యమంలో నేటి మహా విజ్ఞాపన ఒక ప్రథమ దశ మాత్రమే.

డాక్టర్ రాజారావు కుటుంబ పోషణకు ద్రవ్య సహాయం

ప్రభుత్వానికి, ఆంధ్ర సంగీత నాటక అకాడమీకి విజ్ఞప్తి చేస్తూ మద్రాసు సభలో తీర్మానం

మద్రాసు, సెప్టెంబరు 12

భారత ప్రజా నాట్యమండలి ఆర్గనైజర్, ప్రముఖ నటుడు, ఫిలిం డైరక్టర్ అయిన డాక్టర్ జి. రాజారావు అకాల మృతికి గాఢసంతాపాన్ని వెల్లడిస్తూ, ఆయన కుటుంబ పోషణకు తగినంత ద్రవ్య సహాయం చేయవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఆంధ్ర సంగీత నాటక అకాడమీ వారికి విజ్ఞప్తి చేస్తూ ఇక్కడ జరిగిన సభలో ఒక తీర్మానం చేశారు.

గురువారం నాడు ఇక్కడ త్యాగరాయనగర్‌లోని మద్రాసు సోషల్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది.

సభకు ప్రఖ్యాత ఫిలింనటుడు శ్రీ జగ్గయ్య అధ్యక్షత వహించారు.

నాటక కళల, ఫిలిం పరిశ్రమలకు, పీడిత ప్రజలకు ఆయన చేసిన సేవను ఉగ్గడించుచూ పలువురు సభలో ప్రసంగించారు.

[illegible] నాటక రచనలో ఆచార్య ఆత్రేయ, ప్రయోక్తలలో డాక్టర్ రాజారావు అభ్యుదయ పద్ధతులలో క్రొత్త పుంతలు త్రొక్కారని ఆంధ్రదేశ్ నాట్యసంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి, నాట్యవిద్యాలయ డైరెక్టర్ శ్రీ ఎ.ఆర్. కృష్ణ అన్నారు.

ఇంకా శ్రీయుతులు [illegible] ఆనందం (ఆంధ్రదేశ్ సంగీతనాటక అకాడమీ సంయుక్త కార్యదర్శి), స్థానం నరసింహారావు, [illegible] ప్రభృతులు [illegible]

రాజారావు మృతికి సంతాపసూచకంగా [illegible]

అకాడమీ అధ్యక్షులు శ్రీ [illegible] సభకు సంతాపసందేశం పంపించారు.

డాక్టర్ రాజారావు ఒక విశ్వవిద్యాలయం

సినీ నటుడు శ్రీ నాగేశ్వరరావు ప్రశంస

హైదరాబాద్ సెప్టెంబరు 12

'డాక్టర్ రాజారావు ఒక కళా దేశాన ఒక విశ్వ విద్యాలయం' అని ప్రఖ్యాత తెలుగు సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం తరఫున ఇక్కడ జరిగిన సభలో డా॥ రాజారావుకు [illegible] తెలిపారు.

సభకు శ్రీ స్థానం నరసింహారావు గారు అధ్యక్షత వహించారు.

[illegible] శ్రీ నాగేశ్వరరావు గారన్నారు. [illegible]

సినీ నటి [illegible] ప్రసంగిస్తూ [illegible]

సారథీ స్టూడియోలో సంతాప సభ

హైదరాబాద్, సెప్టెంబరు 12

డా॥ రాజారావు మృతికి సంతాపసూచకంగా [illegible] సభ జరిగింది. [illegible] సినీ రచయిత ఆత్రేయ, దర్శకుడు శ్రీ [illegible] ప్రసాద్, నటుడు శ్రీ నాగేశ్వరరావు, [illegible] ప్రసంగించారు.

రాజమండ్రి కళాకారుల మౌన ప్రదర్శన

రాజమండ్రి, సెప్టెంబరు 11

నటుడు, నాటకదర్శకుడు, [illegible] డా॥ గరికపాటి రాజారావు [illegible]

[illegible] అధ్యక్షతన స్మారకసభ జరిగింది.

[illegible] ఆంధ్రదేశంలోని వర్ధమాన నాటక సమాజాలవారందరికీ [illegible] డాక్టర్ రాజారావు ఆంధ్రా థియేటర్ ఫెడరేషన్ [illegible]

[illegible]

సెప్టెంబరు 11

ఆంధ్ర – ప్రజానాట్యమండలి [illegible]

తస్మాత్ జాగ్రత! జాగ్రత!!

కాశ్మీర్ ధారాదత్తం చేయడానికి రాజాజీ సంసిద్ధత

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి [illegible] స్వతంత్ర దినోత్సవం రోజున [illegible] ఒక గొప్ప బహుమతి ఇచ్చారు. [illegible]

"1947 కు పూర్వం కాశ్మీర్ [illegible]

[illegible]



స్వతంత్రపార్టీ ఏమంటారు?

[illegible]

బొకాకోలు తిరోదకాలు

[illegible]

ముగ్గిరి నిష్క్రమణకు కన్నీళ్ళు

[illegible]

— ప్యాపిక్ సెప్టెంబరు 8

ఢిల్లీకి త్వరలో రష్యా సాంకేతిక బృందం

విద్యుత్ కేంద్రాలకు అవసరమైన యంత్ర పరికరాల ధరల నిర్ణయంపై చర్చలకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

[illegible] భారత దేశంలో నిర్మించనున్న విద్యుత్ కేంద్రాలకు అవసరమైన యంత్ర పరికరాలను సోవియట్ యూనియన్ నుండి [illegible] సోవియట్ నిపుణుల బృందం [illegible] విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేశారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ అడిగిన ప్రశ్నకు డాక్టర్ రావు [illegible]

[illegible]

మార్చి 1963-68కు [illegible]

భారత్‌పై పాకిస్తాన్ నీలాపనిందలు

ఆఫ్రికా-ఆసియా సంఘీభావ సమావేశంలో

[illegible] సెప్టెంబరు 11

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ [illegible]

[illegible]

మహారాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

కమ్యూనిస్టులపై మంత్రి విచిత్రారోపణలు

బొంబాయి సెప్టెంబరు 11

మహారాష్ట్ర శాసనసభ ప్రతిపక్షాలన్నీ కలిసి సంయుక్తంగా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై [illegible] మంత్రి శ్రీ వై. [illegible] మాట్లాడుతూ ఈ అవిశ్వాస తీర్మానం దేశంలో అరాజకత్వాన్ని వ్యాపింపజేయుడానికి కమ్యూనిస్టులు పన్నిన కుట్రలో ఒక భాగమని [illegible]

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. జి. పాట్కర్ మంత్రి ఆరోపణలను [illegible]

ఉపమంత్రి తన సంభాషణను [illegible] ప్రజా సోషలిస్టు పార్టీ, పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ వంటి "దేశభక్త పార్టీ"లు కమ్యూనిస్టులతో [illegible] సలహా ఇచ్చారు.

కేరళ మంత్రుల ప్రయాణాల బిల్లులు

త్రివేండ్రం సెప్టెంబరు 11

మంత్రుల ప్రయాణాల [illegible] గురించి ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ శాసనసభకు వ్రాతమూలకంగా, సమాధానం ఇస్తూ [illegible] మంత్రులు తీసుకున్న ఎలవెన్సులు ఇవి:

ముఖ్యమంత్రి రు 12292; హోమ్ మంత్రి 8,183; [illegible] మంత్రి 16,090, కార్మిక మంత్రి రు 6989; పి. డబ్ల్యు. డి. మంత్రి 5828, ఆరోగ్య మంత్రి రు 5391; ఆహారమంత్రి రు 4105 హరిజన సంక్షేమ మంత్రి; రు 5349.

[illegible]

నిర్బంధ పొదుపు పథకంపై రాష్ట్రాల అభిప్రాయాలు

పంపించాలని మైసూరు ప్రభుత్వానికి శ్రీ టి. టి. కృష్ణమాచారి లేఖ

బెంగుళూరు, సెప్టెంబరు 11

నిర్బంధ పొదుపు పథకంపై [illegible] అభిప్రాయాలను పంపించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి [illegible]

ప్రీ-టెక్నాలజీ తరగతి పరీక్ష

ఇక జరుపబడదని నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 10

1961-62 విద్యా సంవత్సరంనుండి [illegible] ప్రవేశపెట్టబడినాయి. [illegible] ప్రీ-టెక్నాలజీ తరగతి [illegible] పరీక్ష జరుపబడదు.

నేటి ప్రపంచం

బర్మాలో సమగ్ర ఆర్థికాభివృద్ధికీ, శాంతిస్థాపనకూ కృషి

నెవిన్ ప్రభుత్వవిధానాలకు ప్రజాదరణ

“బర్మా ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ అనే ముఖ్య ప్రైవేటు వాణిజ్య సంస్థను బర్మా ప్రభుత్వం ఇటీవల జాతీయం చేసింది. అది ప్రైవేటు సంస్థగా ఉండడం తానుచేపట్టిన సోషలిస్టు పంథాకు అనుగుణం కాదని చెప్పి బర్మా ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. ఇదే సమయంలో దేశంలో అనేక సంవత్సరాలుగా చెలరేగుతూవున్న అంతర్యుద్ధాన్ని అంతమొందించి శాంతిని నెలకొల్పేందుకు బర్మా ప్రభుత్వం సంప్రతింపులను ప్రారంభించింది. దేశంలో జరుగుతూవున్న ఆర్థిక,రాజకీయ పరిణామాలకు ఈరెండూ సూచికలు. ఈపరిణామాలను ఈ దిగువ వ్యాసం క్లుప్తంగా తెలియజేస్తుంది.

ప్రస్తుత విప్లవ సమితి ప్రభుత్వం 1962 మార్చిలో అధికారంలోకి వచ్చింది. దేశంలో శాంతిలేనిదే ఎటువంటి అభివృద్ధీ సాధ్యం కాదు కాబట్టి, శాంతి స్థాపన తన ప్రధాన లక్ష్యమని అధికారంలోకి రాగానే ప్రకటించింది.

1948 లో, బర్మా స్వాతంత్ర్యాన్ని సాధించిన కొద్దికాలంలోనే దేశంలో అంతర్యుద్ధం ప్రారంభమయింది. పరాయి సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో దేశంలోని అభివృద్ధి నిరోధక వర్గాలు తెచ్చిపెట్టిన అంతర్యుద్ధమది. దేశ ఆర్థిక వ్యవస్థను పాడుచేయడమే కాకుండా, జపాను దురాక్రమణదారులను, బ్రిటిష్ వలసపాలకులను ఐక్యంగా, ఎదుర్కొని విజయం సాధించిన దేశభక్తియుత శక్తులను ముక్కచెక్కలుగా చీల్చింది ఈ అంతర్యుద్ధం. కమ్యూనిస్టు పార్టీ, రెడ్ ఫ్లాగ్ పార్టీలూ, కారెన్, మాన్, షాన్, కాచిన్ ప్రజలూ అనేక రహస్య సాయుధ సంస్థలను నెలకొల్పారు.

ఇదే కాలంలో షాన్, కారెన్ రాష్ట్రాలలో ఫ్యూడల్ వర్గాలు స్థాపించిన సాయుధ సంస్థలు కూడా కొన్ని ఉన్నాయి. షాన్, కారెన్ రాష్ట్రాలను స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పరచాలనేది ఈ ఫ్యూడల్ వర్గాల కోరిక. ఇది అమెరికా సామ్రాజ్యవాదుల ప్రేరేపణ. అలా అవి 'స్వతంత్ర' రాజ్యాలుగా ఏర్పడితే వాటిని తమ ఆగ్నేయాసియా కూటమిలో కలిపివేసుకోవాలనేది అమెరికా వారి కోరిక.

శాంతి సాధన ప్రయత్నం

ఈ అంతర్యుద్ధం అంతం కావాలని ప్రజలు ఎదురుచూస్తూవచ్చారు. కాని ఇంతకుముందు పరిపాలన నిర్వహించిన ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య సంఘటన పార్టీ, యూనియన్ పార్టీల మంత్రివర్గాలు ఈ విషయంలో [illegible] చెందాయి.

ఇప్పుడు అధికారంలోవున్న విప్లవ సమితి ప్రభుత్వం [illegible] దృష్టితో ఈ సమస్య చేపట్టింది. “దేశంలో సంపూర్ణ శాంతిని నెలకొల్పాల”ని, అంతర్యుద్ధంలో పాల్గొంటున్న రాజకీయ పార్టీలన్నిటికీ జూన్‌లో ఈ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

“ముందుగా నేరాలు చేసిన మనుషులను నిర్బంధించుకోకుండా, దేశాన్ని దుర్భరం చేస్తున్న ముఖ్య సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారాన్ని అన్వేషించాలనే దృష్టితోనూ, దేశంలోని వాస్తవ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని, సంప్రతింపులకు అంగీకరించే ఏ రహస్య సాయుధ సంస్థతోనయినాసరే - అది రాజకీయ లక్ష్యాలతోనే ఆయుధాలు పట్టిందా, లేదా [illegible] ప్రయోజనాలకోసమా అనే వ్యత్యాసం చూపకుండా - సంప్రతింపులు జరిపేందుకు విప్లవ సమితి సంసిద్ధంగా ఉంద”ని ఈ విజ్ఞప్తిలో తెలిపారు.

ముందుగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు

ఈవిజ్ఞప్తిని ప్రకటించడానికి ముందుగానే, దేశీయ విదేశాంగ రంగాలలో చాలా ముఖ్యమయిన కొన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంది. తాను తలపెట్టిన సంప్రతింపుల కివి అనుకూల పరిస్థితిని ఏర్పరిచాయి.

దేశంలోని విదేశీ బ్యాంకులూ అనేక విదేశీ వ్యాపార సంస్థలనూ జాతీయం చేసి, విదేశాలతో వ్యాపారంపై ప్రభుత్వ గుత్తాధికారాన్ని ఏర్పరిచింది. ఈచర్యలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభకరమయినాయి. ప్రజలు ఈ చర్యలను ఆనందంతో స్వాగతించారు. ప్రభుత్వం జాతీయం చేసిన 14 విదేశీ, స్వదేశీ ప్రైవేటు బ్యాంకుల ఆస్తులు 1962 లో మొత్తం 3,31,00,000 క్యాట్లు (ఒక క్యాట్లు 21 డాలర్లతో సమానం) వీటిపై లాభాలన్నీ విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకే దక్కాయి. దేశ ఆర్థికాభివృద్ధికి ఏ విధంగానూ ఉపయోగపడలేదు.

ఈ సంవత్సరం జనవరి మొదట దేశీయ ప్రభుత్వం బర్మా ఆయిల్ కంపెనీ (బి. ఓ. సి.)ని జాతీయం చేసింది. అనేక సంవత్సరాలుగా కోట్ల కొలది ధనాన్ని ఈ బ్రిటిష్ గుత్త వ్యాపార సంస్థ బర్మా దేశంనుంచి తరలించుకుపోతూ వచ్చింది.

విదేశాలతో వర్తకంపై ప్రభుత్వం గుత్తాధికారాన్ని స్వీకరించడంవల్ల దిగుమతులు, [illegible] లభించే విదేశీ మారకద్రవ్యాన్ని దేశంలో పరిశ్రమలనూ, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు వినియోగించడానికి ప్రభుత్వానికి అవకాశం లభించింది.

వ్యవసాయ మార్పులు

బర్మా ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. వ్యవసాయాభివృద్ధికి జనరల్ నెవిన్ ప్రభుత్వం ప్రత్యేక కృషి ప్రారంభించింది. తన కార్యక్రమంగా ప్రకటించిన “బర్మా సోషలిస్టు పంథా” ననుసరించి ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలను ప్రారంభించింది. సహకార వ్యవసా

ఏ. మాలోవ్

యాన్ని, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను పెంపొందించనూ[illegible]

కవులుదారుల చేతుల్లో [illegible] భూస్వాములు - [illegible] సంబంధాలను క్రమబద్ధం చేసేందుకు [illegible] చేసింది. ప్రభుత్వం [illegible] వ్యవసాయ యంత్రాలను [illegible] నెలకొల్పింది. ఇటీవల యూనియన్‌కు సోవియట్, చెకోస్లోవేకియా ట్రాక్టర్లు వస్తున్నాయి.

మధ్య బర్మాలోని వరి ప్రాంతాల్లో ఇరిగేషన్ పనులను ప్రారంభించింది. ఉదాహరణకు [illegible] టాక్ జిల్లాల్లో 80 వేల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక పెద్ద ఆనకట్టను సోవియట్ సాయంతో నిర్మిస్తున్నారు.

వ్యవసాయ కార్మికులు, బీద రైతులతో సహకార గ్రామాలు

వ్యవసాయ కార్మికులూ, భూములేని బీద రైతులూ మాత్రమే నివసించే సహకార గ్రామాలను ఏర్పరచడానికి ఏప్రిల్‌లో ప్రభుత్వం ఒక పథకం తయారు చేసింది. దాని ప్రకారం అమలు జరుపుతున్నారు. దిగువ బర్మాలోని పెగు ప్రాంతంలో అటువంటి సహకార గ్రామానికి ప్రధాని నెవిన్ ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఆ గ్రామంలోని వారు ప్రభుత్వ సహాయంతో ఇప్పటికే ఇళ్ళు కట్టుకొని 15 వందల ఎకరాలలో సాగు చేయడం ప్రారంభించారు. [illegible] కట్టుకున్నారు. ఒక పాఠశాల, ఒక రక్షణ స్టోర్సు, పశు వైద్యశాల, చికిత్సాలయం, ట్రాక్టర్ల షెడ్డు ఇవన్నీ ఉంటాయి.

బర్మాలో వ్యవసాయ సమస్యా పరిష్కారానికి ఈ సహకార గ్రామాల స్థాపన మొదటి మెట్టు అని అనుకుంటున్నారు.

రాజకీయ రంగంపై ప్రభావం

ఆర్థిక రంగంలో ఈ సంస్కరణ ప్రభావం రాజకీయరంగంపై సహజంగా పడింది.

బర్మా చరిత్రలో తొలిసారిగా ఈ పేదల ఈ దినోత్సవాన్ని [illegible] జరిపారు. కార్మికుల ప్రతినిధులూ, ప్రభుత్వ ప్రతినిధులూ కలిసి ఈ దినోత్సవ కమిటీలను అన్ని పెద్ద పట్టణాల్లోనూ ఏర్పాటు చేశారు. రంగూన్, మాండలే, [illegible] మొదలయిన నగరాల్లో బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శనలు జరిగాయి.

రంగూన్‌లో రెండు లక్షలమంది ప్రదర్శకుల నుద్దేశించి ప్రధాని నెవిన్ ప్రసంగిస్తూ, కార్మికులూ, కర్షకులూ తమ [illegible] పటిష్ఠం చేసుకోవాలనీ, బర్మా శ్రామికులలో పదవవర్గ [illegible].

మేడదినానికి ముందురోజున కార్మికుల పరిస్థితులను [illegible] ప్రకటనను దేశంలో ఎంతో సంతోషం వ్యక్తమయింది. కార్మికుల హక్కుల రక్షణకు అనేక చర్యలను ఇందులో తెలిపారు. ప్రభుత్వం జాతీయం చేసిన సంస్థలలో కార్మికుల సమితులను ఏర్పాటు చేయాలని ఈ ప్రకటనలో ఒక అంశం. రంగూన్‌లోని ఒక [illegible] మోటారు [illegible] కార్మిక సమితి ఏర్పడింది.

అమెరికా కుతంత్రాలకు ఆటకట్టు

ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాలకు దేశంలోనూ విదేశాల్లోనూ విస్తృతంగా ఆమోదం లభించింది. శాంతియుత సహజీవనం, అన్ని దేశాలతోనూ స్నేహసంబంధాలు, అణ్వాయుధ నిషేధం, సమగ్ర సంపూర్ణ నిరాయుధీకరణ, వలస విధాన నిర్మూలనం ఈ విధానానికి ప్రాతిపదికలు. అణ్వస్త్ర పరీక్షల నిషేధం గురించి జరిగిన మాస్కో ఒప్పందాన్ని బర్మా ప్రభుత్వం బలపరచింది. దీనిపై సంతకం చేసిన మొట్టమొదటి దేశాలలో అదొకటి.

ఈ తటస్థ, శాంతియుత విదేశాంగ విధానాలకు అనుగుణంగా బర్మా ప్రభుత్వం అమెరికా కుతంత్రాలకు ఆటకట్టు వేసింది. ‘శాంతి దళాల’ పేరుతో ప్రచారకులనూ, గూఢచారులనూ పంపే అమెరికా పథకాన్ని బర్మా నిరాకరించింది. ఆసియా ఫౌండేషన్, ఫోర్డ్ ఫౌండేషన్ మొదలైన అమెరికా సంస్థలనూ, “ఫ్రీవరల్డ్” అనే అభివృద్ధి నిరోధక పత్రికనూ నిషేధించింది.

ప్రజాదరణ

ప్రభుత్వ విధానాల్లోని అభివృద్ధికర అంశాలను ప్రజలు విస్తృతంగా ఆహ్వానించి, బలపరుస్తున్నారు. “బర్మా సోషలిస్టు పంథా” లోని కార్యక్రమాలను అమలుజరపడంలో విప్లవసమితి ప్రభుత్వానికి అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంస్థలు తమ సహకారాన్ని అందజేస్తున్నాయి. ఆర్థిక సంస్కరణలను అమలు జరిపి, పెట్టుబడిదారీ పంథా కాని మార్గంలో దేశం అభివృద్ధిపొందేలా చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం.

ఈ విధానాన్ని బర్మా [illegible] తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బర్మా కూడా ఆగ్నేయాసియాలోని ఇతరదేశాల్లాగా, ఆర్థికంగా, రాజకీయంగా తమపై ఆధారపడవుండాలనేది బ్రిటిష్, అమెరికా సామ్రాజ్యవాదుల అభిలాష. ఈ సామ్రాజ్యవాదులతోనూ, ఫ్యూడల్ పెత్తందారు వర్గాలతోనూ సన్నిహిత సంబంధాలు గల బర్మా అభివృద్ధి నిరోధక వర్గాలు కూడా ఈ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

సోషలిస్టు పార్టీ విచ్ఛిన్నకర పాత్ర

బర్మాలో ప్రభుత్వ వ్యతిరేక వర్గాల కాలుగా సోషలిస్టు పార్టీ వ్యవహరిస్తున్నది. దేశంలో రాజకీయ కల్లోలాన్ని తెచ్చిపెట్టడంలో ఈ పార్టీ పాత్ర చాలా ఉంది. “సోషలిస్టు బర్మా” యే తమ లక్ష్యమని ఈ పార్టీ చెప్పుకుంటుంది. కాని, ఆచరణలో అది మొదటినుండీ పెట్టుబడిదారీ వర్గాలను బలపరుస్తూ, పెట్టుబడిదారీ పంథానే బలపరుస్తూ విదేశీ గుత్త పెట్టుబడిదారీ వర్గాలకు బర్మాను అంటిపెట్టడంకోసం కృషిచేస్తూ వచ్చింది.

దేశంలో అంతర్యుద్ధం రావడానికి ఈ ధోరణే ప్రధాన కారణము.

దేశంలో శాంతిని స్థాపించడానికి 1958 లో ప్రభుత్వం చేసిన యత్నాన్ని ఈపార్టీ ధ్వంసం చేసింది. ఆనాడు అధికారంలోవున్న ఫాసిస్టు వ్యతిరేక సంఘటనలోని ఈ పార్టీ [illegible] కమ్యూనిస్టు పార్టీ, అభివృద్ధి శక్తులతో సంప్రతింపులు జరిపే అవకాశం లేకుండా చేయడానికి ఆ పార్టీ అడ్డుపడింది.

నెవిన్ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం [illegible] కారణం. సోషలిస్టు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశాభివృద్ధిని [illegible] అభివృద్ధి కాముక సంస్థలను [illegible], దేశంలో అంతర్యుద్ధాన్ని తెచ్చిపెట్టారు.

ఇప్పటి ప్రభుత్వం అందరికీ క్షమాభిక్ష ప్రకటించి, సోషలిస్టులతో సహా అనేక మంది రాజకీయ ఖైదీలను విడుదలచేసి, దేశంలో శాంతి స్థాపనకు యత్నాలను ప్రారంభిస్తే, ప్రజాస్వామ్యం కరువైందంటూ సోషలిస్టు పార్టీ నాయకులు గోల పెడుతున్నారు.

బర్మా జాతీయ నాయకుడు జనరల్ ఆంగ్ సాన్ 16 వ వర్ధంతిని దేశం జరుపుకుంటున్న సమయంలో, జూలైలో, ఒక ప్రకటనద్వారా, రహస్య సాయుధ సంస్థలతో సంప్రతింపులకు [illegible] ఆరోపించారు. కొందరు అమెరికా [illegible] అవలంబించిన [illegible] ఖండించారు.

దేశంలో శాంతి స్థాపన కృషి సాగుతూ, విదేశీ సామ్రాజ్యవాదవర్గాలతో చేతులు కలిపి విచ్ఛిన్నకరచర్యలకు పూనుకొంటున్న కారణంగా ఆగస్టులో ప్రభుత్వం [illegible] అరెస్టు చేసింది.

నెవిన్ విధానాలకు ప్రజామోదం

రహస్య సంస్థలతో సంప్రతింపుల ద్వారా దేశంలో శాంతిని నెలకొల్పాలనే నెవిన్ విధానాన్ని ప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారు.

యునైటెడ్ వర్కర్స్ పార్టీ, మరికొన్ని సంస్థల కూటమిగా “సంప్రతింపుల విజయసాధక ప్రజాసంఘం” ఒకటి రంగూన్‌లో ఏర్పడింది. అన్నివర్గాల ప్రజల ప్రతినిధులు ఇందులో ఉన్నారు. సంప్రతింపులు జరుగుతున్న కాలంలో రంగూన్‌లో బ్రహ్మాండమైన సభ జరిగింది.

రెడ్ ఫ్లాగ్ పార్టీ, కారెన్ నేషనల్ యూనియన్, కాచిన్ స్వాతంత్ర్య సైన్యం తదితర సంస్థలతో ఇదివరకే సంప్రతింపులు జరిపాయి. సంప్రతింపులకు సంసిద్ధతను తెలుపుతూ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు థాన్ థున్ [illegible] అంతర్యుద్ధానికి శాంతియుత పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉందని [illegible]. (కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు నెవిన్‌తో సంప్రతింపులు ప్రారంభించారు)

ఈ అంతర్యుద్ధాన్ని అంతమొందించి, సంపూర్ణ జాతీయ ఐక్యతను సాధించేందుకు బర్మా ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారు. ఆర్థిక, రాజకీయాభివృద్ధికి ఇది అత్యావశ్యకమని గుర్తించారు.

(‘న్యూటైమ్స్’ నుండి)

తెలుసుకోతగ్గవిశేషాలు

పోర్చుగల్‌లో ప్రజల దుస్థితి

పోర్చుగల్ దేశం ఇటీవల కాలంలో ప్రపంచ ప్రజల దృష్టిలోకి వచ్చింది. అంగోలా మొదలయిన దాని వలస దేశాల్లో సాగుతూన్న పైశాచిక వలస పాలన అంతం కావాలని జాతీయ విముక్తి పెద్ద ఆందోళన జరిగింది. పోర్చుగీసు వలసపాలకుల ఫాసిస్టు నియంతృత్వం [illegible] గోవా, డయ్యు, డామన్ ప్రజలకు తెలిసివచ్చింది.

ఈ దుస్థితి వలసదేశాల ప్రజలకే మాత్రమే పరిమితం కాదు. అసలు పోర్చుగల్ దేశంలో ప్రజాసామాన్యం కూడా నానా హింసల పాలవుతున్నారని ఏ. క్రాంట్ అనే పత్రికా రచయిత, ఆదేశంలోని పరిస్థితులను వ్యక్తంగా పరిశీలించి తెలుసుకున్నారు.

ఆ వివరాలు ఈ దిగువ నివ్వబడుతున్నాయి.

పోర్చుగల్ రాజధాని లిస్బన్ నగరం యూరపులోని సుందర రాజధానుల్లో ఒకటి. అయితే పాత పట్టణం 1775 సంవత్సరంలో వచ్చిన భూకంపంలో నాశనమయిన తరువాత ఆ సందర్భంలో [illegible] పూర్తిగా ధ్వంసమయింది. రోమన్ల కాలంనాటి, అక్కడి కొండపై మూర్ జాతి పాలకులు నిర్మించిన కోట ఒక్కటే ధ్వంసం కాకుండా మిగిలింది.

కొత్తగా నిర్మించిన నగరం మధ్య భాగంలో విశాలమయిన వీధులూ, అందమయిన భవనాలూ, పార్కులూ, [illegible] ఉన్నాయి.

కాని కొండ ప్రక్కనే మూర్ జాతి [illegible], కొత్తగా [illegible] పంటచేలు, [illegible] గొందులు [illegible] సామాన్యం నివసించే ఆ గొందె గొందెలే.

ముఖ్య వీధుల్లో కూడా ఇంటింటికి నీళ్ళ [illegible] కారణం అక్కడి పరిస్థితులలో బాగా పరిచయమున్న బ్రిటిష్ వ్యాపారి కేయు డోడు బ్రాంటీ తెలిపారు. ముఖ్య వీధుల్లో నెలకు రెండు సార్లు నీళ్ళ [illegible]. కొన్ని వీధుల్లో అయితే పాడుకోడానికి, వృత్తులకు కూడా పోలీసు అనుమతి అవసరం. పల్లెల్లో జీవితం మరీ దుర్భరం. కనీసం పనిమీదకు వెళ్ళే అవకాశం కూడా పోర్చుగల్‌లో చాలామంది ప్రజలకు సంవత్సరానికి మూడునెలలకే దొరుకుతుందట!

ఆ పాఠశాలలు, విద్యా విషయం మరీ దారుణం. విద్యా విషయంలో “అంధకారం కొన్నాళ్ళ”నూ, ‘అక్రమ ఆకతాయుల’నూ [illegible] పోర్చుగల్‌లో నిరక్షరాస్యత వెల్లివిరుస్తోంది. దేశంలోని అభివృద్ధి పథాన్ని అడ్డుకునే [illegible] 1936 లో పాఠశాలలనూ, ఉపాధ్యాయులనూ [illegible] నిర్బంధించారు. ఈనాడు పోర్చుగల్లో 40 శాతం ప్రజలు నిరక్షరాస్యులు. 72 శాతం పౌరులకు ఓటు హక్కు లేదు.

పోర్చుగల్ అంతటిలోనూ వినోదానికి అవకాశాలు చాలా తక్కువ. దేశంలోని గోధుమ పంట చాలా ఎక్కువభాగం [illegible] అక్కడే. కాని, ఆ ప్రాంతంలో గ్రామాలకు [illegible] అక్కడ దారిద్ర్యం [illegible] ఉంది. ఆ ప్రాంతం గ్రామాల్లోని ప్రజల్లో 90 శాతం వ్యవసాయ కూలీలు. వాళ్ళకి, కాని వారిలో ఎవరికీ సొంత భూములు లేవు. అక్కడి భూములన్నీ ఫ్యూడల్ భూస్వాములవి.

దేశం మొత్తంమీద 50 శాతం వ్యవసాయ [illegible] కలిగిన అతి కొద్దిమంది భూస్వాములు [illegible] మంది చిన్న రైతులు [illegible].

26 వేలకు పైగా గ్రామాల్లో [illegible] ఏ సౌకర్యమూ లేదు. [illegible] 150 సంవత్సరాల [illegible] సహాయం [illegible] ప్రజల ఆరోగ్యం [illegible] దారిద్ర్యం [illegible].

దేశంలో ఎటువంటి ఆర్థిక [illegible] కనబడుతుంది. [illegible] అంతా [illegible] సంవత్సరం పోరాటం [illegible].

అయితే విదేశీ పెట్టుబడిదారులకు చాలా ఎక్కువగా ఉన్న దేశం పోర్చుగల్లు. మొత్తం ఆర్థిక వ్యవస్థ పదిహేను కంపెనీల చేతుల్లో ఉంది. ఒక కుటుంబానికి చెందిన [illegible] అనే సంస్థ పెట్టుబడి 23 కోట్ల డాలర్లు. అంటే దేశం మొత్తం బడ్జెట్‌తో సమానం అన్నమాట. ఇంతటి [illegible].

ఇటువంటి విదేశీ పెట్టుబడులు - ప్రధానంగా పశ్చిమ జర్మనీ, బ్రిటిష్, అమెరికా పెట్టుబడులు దేశంలో చొరబడ్డాయి. [illegible] కార్మికులు [illegible] విదేశీ పెట్టుబడులు [illegible] ఆర్థిక రంగంపైనే కాకుండా రాజకీయ రంగంపై కూడా ప్రాబల్యం సంపాదించాయి.

విదేశీ, స్వదేశీ గుత్తపెట్టుబడిదారీ [illegible] సాగిస్తూ [illegible] వ్యవసాయాలు [illegible] 28 శాతంగా [illegible] కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. పనిపరిస్థితులు దుర్భరం. పోర్చుగల్లో ఏటా 4 లక్షల ప్రమాదాలు జరుగుతుంటాయి. వీటిలో కనీసం 4 వందలమంది చనిపోతుంటారు.

ఈ పరిస్థితిని సహించలేక, సాలజార్ ఫాసిస్టు [illegible] దాదాపు [illegible] ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సైనికులు [illegible] ప్రభుత్వం ఖర్చు చేస్తూంది. అనేక గ్రామాలలో [illegible] ఉన్నాయి. ఫ్యాక్టరీలలో కార్మికులలో కూడా [illegible] ఏర్పాటు చేశారు. [illegible] ప్రతీకారానికి [illegible].

లిస్బన్‌ సమీపంలో 1956-60 మధ్యకాలంలో 24 వేల మంది [illegible] సలజార్ పోలీసులు పట్టణాల్లోనూ, గ్రామసీమల్లోనూ స్వైరవిహారం సాగిస్తున్నారు.

1933 లో ఫాసిస్టు వ్యతిరేకతను వ్యక్తం చేసినందుకు అరెస్టయిన [illegible] ప్రముఖ [illegible] కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు - అన్ని రంగాలవారూ ఉన్నారు.

రహస్య పోలీసుల చిత్రహింసల విషయం వేరే చెప్పనక్కరలేదు. [illegible] నిద్రపోకుండా చేయడం చిత్రహింసలలో [illegible]. ప్రముఖ [illegible] ఆరోగ్యం [illegible] రోజులపాటు నిద్రపోకుండా చేసి హింసించారు.

ఇంత చేస్తున్నా సాలజార్ ఫాసిస్టు ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. అంగోలా మొదలయిన వలస దేశాల ప్రజాపోరాటాల ప్రభావం పోర్చుగల్ ప్రజలపైన కూడా పడుతూంది. విదేశీ గుత్త పెట్టుబడిదారులు అండలేకపోతే, ఆ ముఠా [illegible] ఏనాడో కూలిపోయేది. సాలజార్ ప్రభుత్వం ఇదివరకే కూలిపోయేది.

ఆపోర్చుగీసు వలస స్థావరాలకు చెందిన [illegible] కాలాన్ని పెంచిన సంవత్సరానికి ఎనిమిది కోట్ల డాలర్లు ఇస్తాయి అని అమెరికా వారు అంటున్నట్లు లోగడ పత్రికలు ప్రకటించాయి. అంగోలా ప్రజలపై [illegible] యుద్ధానికి సాలజార్ సంవత్సరం ఒక్కొంటికి [illegible] ఇంతే అని కూడా పోర్చుగల్ పత్రికలు తెల్పాయి.

కాని, పోర్చుగల్లో పరిస్థితి పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించినవారికి ప్రస్ఫుటమవుతుంది. అక్కడి ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వామిక శక్తులు ఏకమవుతున్నాయి. విదేశాల్లో ఉండిపోయిన ప్రముఖులు కూడా ఏకమవుతున్నారు. ఈ సంవత్సరారంభంలో జరిగిన ఈ సంస్థల సమావేశంలో ఒక కార్యక్రమం నిర్ణయించారు. సాలజార్‌పై పోరాటానికి కూడా సిద్ధం కావాలని నిర్ణయించారు. ఈ పోరాటంలో పోర్చుగల్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖపాత్ర నిర్వహిస్తోంది.

దక్షిణ వియత్నామ్ విషయమై అమెరికా కల్లబొల్లి ప్రచారం

తన పాత్రను కప్పిపుచ్చుకునే యత్నం

దక్షిణ వియత్నాంలో ఇటీవలి ఘటనలతో, అసలే దుర్బలంగా ఉన్న అమెరికా కీలుబొమ్మ దినదియం ముఠాస్థానం ఇప్పుడు మరింత కదిలిపోయింది. అతని నియంతృత్వ సింహాసనం కదలిపోతూంది.

బౌద్ధమతస్థులు, దేశంలోని దేశభక్తియుతవర్గాలన్నిటిపైని హింసాకాండ కొనసాగించడం దక్షిణ వియత్నాంలో ఉద్రిక్తతను మరింత తీవ్రం చేసింది. చాలాకాలంగా గెరిల్లా పోరాటాలకు రంగస్థలంగా ఉన్న గ్రామసీమల్లోనే కాకుండా, పట్టణాల్లోనూ డిన్ దియమ్ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం వెల్లువెత్తుతూంది. దక్షిణ వియత్నామ్‌లోని సంక్షోభం [illegible] ఆ దేశాలకే కాకుండా, ఆగ్నేయాసియా అంతటికీ శాంతికి ప్రమాదకరం.

ఈపరిస్థితుల్లో అమెరికా ప్రభుత్వ [illegible] అక్కడి పరిస్థితులు నేడు [illegible] ప్రచారం చేస్తున్నారు. తమ పాత్ర [illegible] అక్కడి పరిస్థితులు నేడు విస్పష్టంగా పరిశీలిస్తున్నట్లు, నిర్దిష్ట [illegible] ప్రతిపాదనలు చేస్తున్నట్లు వారు నటిస్తున్నారు.

అయితే ఈపరిస్థితుల “ప్రకంపనల” ఎలా ఏర్పడుతున్నదనేది అమెరికా పత్రికల్లో [illegible]. ఉదాహరణకు “ప్రభుత్వం మారదు. లేక ప్రభుత్వ విధానాలు మారవలెను - ఇదే ఇప్పుడు దక్షిణవియత్నామ్‌లో కావలసినది” అని ‘న్యూయార్క్ టైమ్స్’ పత్రిక రాసింది. ఇది ఆయా వర్గాల [illegible] కోసంచేసే వాదన మాత్రమే. దక్షిణ వియత్నామ్‌లో డిన్ దియమ్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వ అండతో మాత్రమే మనగలుగు[illegible] [illegible] శక్తి అమెరికా [illegible] అక్కడ పట్టంగట్టింది అమెరికావారు. ఆనాటినుండి ఆయనను అధికారంలో నిలబెట్టి ఉంచుతున్నది అమెరికా తుపాకులే.

ఈ ఒక్క సంవత్సరంలోనే డిన్ దియమ్ ముఠాకు అమెరికా “సహాయం” యాభై కోట్ల డాలర్లు మీరుతుందని “న్యూయార్క్ టైమ్స్” పత్రిక

ఇ. అలెగ్జియేవ్

ఆగస్టు 28 న తెలిపింది. డిన్ దియమ్ ముఠాకు 14 వేలమంది అమెరికా సైనికులూ, సైనికాధికారులూ సాయపడుతున్నారు.

ఇంతచేస్తూకూడా అమెరికా వారు ఏ పాపమూ ఎరుగనట్లు దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ విధానంలో మార్పులు అవసరమని పదే పదే అంటున్నారు. దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం అంటూ, ఆ ప్రభుత్వసొంత విధానం అంటూ నిజానికి ఏవీలేవు. అక్కడ అధికారం సాగిస్తున్నది అమెరికా పాలకవర్గాలు. సైగాన్‌లోని తమ కీలుబొమ్మద్వారా వారు అమలు జరుపుతున్నది వారి విధానం మాత్రమే. అందుచేత ఈ కీలుబొమ్మలు మారినా దక్షిణ వియత్నామ్‌లో అమెరికా సామ్రాజ్యవాద విధానం మారదు. అక్కడ నేటిదారుణ పరిస్థితులకు దారి తీసినది ఈ అమెరికా విధానాలే.

దక్షిణవియత్నామ్‌ని ఒక ప్రధాన సైనిక స్థావరంగానూ, ఆగ్నేయాసియాలో తమ ప్రాబల్యాన్ని మరింత పెంచుకోడానికి ఒక బలమయిన కేంద్రంగానూ, మార్చుకోడానికి అమెరికా అభివృద్ధి నిరోధకవర్గాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ కోరికను నెరవేర్చుకోడానికి వారు అవినీతిపరులకు అక్కడ పట్టం కట్టారు. ఇంతవరకే మూడువందలకోట్ల డాలర్లను అక్కడ గుమ్మరించారు. జాతీయ విముక్తి సైనికులపై స్వయంగా యుద్ధం చేయడానికి తమ సైనిక దళాలను పంపేటంత దూరం వెళ్ళారు.

తాము నిలబెట్టిన ప్రజా వ్యతిరేక దియమ్ ప్రభుత్వం, పూర్తిగా విఫలమయిందని అమెరికా ప్రచారకులు ఈనాడు ఒప్పుకోక తప్పడంలేదు. అయితే ఈ ఘటనల ప్రాముఖ్యం ఇంత మాత్రమే కాదు.

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా సామ్రాజ్యవాదుల విధానం విఫలమయిందని కూడా దీని అర్థం. ఈ వాస్తవ విషయాన్ని మాత్రం అమెరికా ప్రచారకులు కప్పిపెట్ట జూస్తున్నారు.

జరగవలసిన మార్పులు

వాస్తవంగా, దక్షిణవియత్నామ్‌లో మార్పులు ఏనాడో జరగవలసింది. అవి అనివార్యం కూడా. దక్షిణ వియత్నామ్ వ్యవహారాల్లో అమెరికావారి జోక్యం, సైనిక జోక్యం పూర్తిగా అంతం కావడం, జరగవలసిన మార్పులలో ప్రధానమయినది. ఈ జోక్యం కొనసాగుతున్నంతకాలమూ, అక్కడ [illegible] అంతం కావడంగానీ, అక్కడి సాయుధ సంఘర్షణ అంతం కావడం గానీ, ఆగ్నేయాసియా దేశాలన్నిటి శాంతి భద్రతలకు ప్రమాదం తొలగిపోవడం గానీ, జరగదు. అందువల్లనే, దక్షిణ వియత్నామ్ నుండి అమెరికా సేనలను ఉపసంహరించడమూ, తమ వ్యవహారాలను తామే పరిష్కరించుకునే హక్కును దక్షిణ వియత్నామ్ ప్రజలకు ఇవ్వడమూ ఎంతో అవసరం.

డాలర్ రాజ్యంలో కార్మిక పోరాటాలు

ఈ సంవత్సరం మొదటి ఆరు మాసాల్లోనూ అమెరికాలో మొత్తం 2018 సమ్మెలు జరిగాయని ‘టాస్’ వార్తా సంస్థ ప్రకటించింది. వీటిలో మొత్తం 6,48,000 మంది కార్మికులు పాల్గొన్నారు. 91 లక్షల కార్మికుల సగటు రోజు పని పరిశ్రమలకు నష్టమయింది.

సామ్రాజ్యవాదులకు చెంపపెట్టు పెట్టిన సింహళం

బ్రిటిష్, అమెరికా సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడిదారీ వర్గాలకు, చిన్నదేశమయిన సింహళం దిమ్మతిరిగేలాంటి చెంపపెట్టు పెట్టి, సెబాస్ అనిపించుకొంది. సామ్రాజ్యవాదుల బెదిరింపులకు లొంగి తన సార్వభౌమాధికారాలకు భంగం కలిగించుకునేది లేదని [illegible] ఆచరణలో రుజువు చేసింది.

దేశంలోని అమెరికా గుత్త వ్యాపార సంస్థలు ఎస్సో, కాల్టెక్స్, [illegible] బ్రిటిష్ సంస్థ [illegible] పెట్రోలు బంకులను జాతీయం చేసిన దగ్గరనుంచి, సింహళ ప్రభుత్వంపై అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కక్ష తీవ్రంగా ఉంది. ఏ విధంగానయినా [illegible] కాళ్ళబేరానికి తేవాలని ఎన్నోకొన్ని ఎత్తులు పన్నారు.

ఈ సంవత్సరారంభంలోనే సింహళానికి ఇస్తున్న సహాయాన్ని అమెరికా ప్రభుత్వం ఆ దేశానికి తన ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తున్నానని ప్రకటించింది. కాని, ఫలితం అమెరికా ఆశించిన దానికి విరుద్ధంగా రూపొందింది. సింహళ ప్రభుత్వం కాళ్ళబేరానికి రాలేదు సరికదా, తన సార్వభౌమాధికారాన్ని మరింత ప్రస్ఫుటం చేసుకుంది.

విదేశీ నూనె గుత్త వ్యాపారసంస్థల కార్యకలాపాలను క్రమంగా పరిమితం చేస్తూ కొత్త అంశాలను అమలుజరిపింది. ఫిబ్రవరి, [illegible] పెట్రోలియం [illegible] హక్కు ప్రభుత్వ [illegible] చేయడానికి చేసింది. ఆ హక్కును ప్రభుత్వసంస్థ అయిన సింహళ పెట్రోలియం కార్పొరేషన్‌కి అప్పగించింది. ప్రపంచ మార్కెట్టులో నూనె ధర బాగా తగ్గిపోయినా, ఈ సంస్థలు ధరలు అమ్మకపుధరలను మాత్రం పెంచే ఉంచాయి. దీని అరికట్టడానికి సింహళ ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

అసలుకే పెద్ద ఎత్తున ఈ సామ్రాజ్యవాద గుత్త వ్యాపార సంస్థలు గ్రహించాయి. అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వాలు, [illegible] ఈసారి సింహళాన్ని బెదిరించ జూశాయి. ఈసారి బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలు కూడా ఈ బెదిరింపు కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాలు పంచుకున్నాయి.

ఈసారికూడా ఫలితం అనుకున్నదానికి విరుద్ధంగా తేలింది. 1964 జనవరి నుంచి [illegible] లేకుండా, ఒక్క [illegible] ఉపయోగించే పెట్రోలు మినహా తక్కిన అన్ని రకాల పెట్రోలియం సరకుల దిగుమతి, పంపిణీ, అమ్మకం అంతటినీ సింహళ పెట్రోలియం కార్పొరేషన్‌కి గుత్తాధికారం ఇస్తూ శాసనసభ ఆగస్టులో ఒక శాసనం చేసింది.

బ్రిటిష్, అమెరికా సామ్రాజ్యవాదుల ఒత్తిడి బెదిరింపులకు ఈ చిన్నసింహళం ఇంత గట్టిగా నిలబడడంతో, సోషలిస్టు దేశాల అండ కూడా ఎంతగానో తోడ్పడింది. బ్రిటిష్, అమెరికా నూనె వ్యాపార సంస్థలు సరఫరా నిలిపివేసినా కూడా ఇబ్బంది లేదు. సోషలిస్టు దేశాలు కావలసినంత నూనె సప్లయి చేస్తామని వాగ్దానం చేసింది.

సింహళ పెట్రోలియం కార్పొరేషన్ సైన్యంగా [illegible] అప్పగించడం వల్ల దేశానికి సంవత్సరానికి ఒకకోటి 70 లక్షల రూపాయల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని సింహళ ఆర్థికశాఖామంత్రి చెప్పారు.

సింహళాన్ని అదిరించి లొంగదీసుకోవాలనే ప్రయత్నాలను సామ్రాజ్యవాదులు ఇంకా మానుకోలేదు. జాతీయం చేసిన ఆస్తులకు గాను నష్టపరిహారాన్ని చెల్లించాలని [illegible] బ్రిటిష్ కామన్వెల్తు శాఖమంత్రి డంకన్ శాండీస్ స్వయంగా సింహళ ఆర్థిక మంత్రిపై ఒత్తిడి తెచ్చారు.

నష్టపరిహారం చెల్లింపు ఆలస్యం కావడానికి అంతర్జాతీయ బాధ్యులెవ్వరో, సంస్థల వ్యవహారాలను గురించి పూర్తి వివరాలను వారు సకాలంలో అందజేయక పోవడమే ఇందుకు కారణమనీ, సింహళ ఆర్థిక మంత్రి బదులుగా చెప్పారు. అంతేకాదు, నష్టపరిహారం ఎంత చెల్లించాలో, అందుకోసం ప్రత్యేకంగా తాము నియమించిన కమిటీ నిర్ణయిస్తుందని నొక్కి అన్నారు. డంకన్ శాండీస్ మరేమీ మాట్లాడలేక పోయారు.

కలవ బానిసత్వం నుండి విముక్తిపొంది స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న దేశాలు-అవి ఎంత చిన్నవయినా సరే-తాము ఉత్తమవిద్యాలయాలకాలం [illegible] లొంగిపోవడానికి చిన్న సింహళం ఈ విధంగా బ్రిటిష్, అమెరికా సామ్రాజ్యవాద వర్గాలకు మరోసారి చెంపపెట్టు పెట్టి ఋజువు చేసింది.

నీటా

మంచి
ప్రెస్
బటన్‌లకు
పెట్టిన
పేరు

NITA

నీటా

మీకు [illegible]

[illegible]
13, [illegible]
మద్రాసు-1

తయారీదారులు.
విదల్ ఇండస్ట్రీస్
(ఇండియా) లిమిటెడ్
[illegible]
దక్షిణ ఇండియా!

SOMC 318

రేడియో

శనివారం, సెప్టెంబరు 14
శక 1885, భాద్రపద 23

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 6-30 శుభోదయము; 6-35 ప్రసార వివేకాలు, 6.40 ఆం. వా; 6-45 భక్తిరంజని: శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం; 6-55 సూక్తిముక్తావళి; 7.00 తె. వా; 7-15 సంగీత శిక్షణ; 7-30 వాద్యబృందం; 8.00 ఆం. వా; 8.15 దేశభక్తి గేయాలు; 8-30 మధురమణి అయ్యర్; 9.00 సమాప్తం.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం (హై.రి.); 1.00 రేడియో కళాశాల: కదంబ కార్యక్రమం, 1-30 భారతదేశం-చైనా భూతం; 1.40 హిం. వా; 1-50 తె. వా; 2.00 బొమ్మరిలు, 3.00 సమాప్తం.

సాయంత్రం. 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 చిటివినోదం; 6-30 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7.15 గ్రామస్థులకు, 7-30 వివేకానందుని శాస్త్రీయ జాతీయ దృష్టి-ప్రసంగం; 7-40 వి రా మ సంగీతం; 8-00 ఫిర్మ్ సంగీతం; 8.15 శ్రోతల ఉత్తరాలకు-జవాబులు; 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఢి. రి.), 8.40 లలిత సంగీతం; 8-00 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9.15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9-25 పరివాట, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢి. రి); 11.00 ఆం. వా; 11.05 సమాప్తం-జనగణమన.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉదయం. 6-00 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6-30 ఆం. వా; 6-35 భక్తిరంజని (మ. రి.); 6-50 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 సంగీత శిక్షణ (మ. రి.), 7-30 బృందగానం; 7-45 దేశభక్తి పాటలు; (హి. వ); 8-00 ఆం. వా; 8-15 విజయవాడ రిలే; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 రేడియో కళాశాల (వి. రి.); 1-30 లలిత సంగీతం; 1.40 హిం. వా; 1-50 తె. వా; 2.00 హైదరాబాద్ బి. రిలే, 2-10 ఉ. వా; 2-30 హైదరాబాద్ బి. రిలే; 2-40 సమాప్తి.

సాయంత్రం. 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా, 6-15 ప్రస్తుతాంశం; 6-20 ఖవాలీ-ఉర్దూ లో కార్యక్రమం: 7.00 తె. వా; 7-35 శ్రోతల ఉత్తరాలకు-జవాబులు (ఉర్దూ, 7 30 హై. బి. రిలే, 8.00 ప్రసంగం (ఉర్దూ); 8-10 వివిధ సంగీతం; 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఢి. రి.); 8.40 వి రా మ సంగీతం; 8 45 పరిచయ పత్రం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢి. రి); 11.00 ఆం. వా, 11-05 సమాప్తి-జనగణమన.

హైదరాబాద్ (బి)-కడప

25.21 మీ (1190 కిలో సై)
49.42 మీ (6385 కిలో సై)

ఉదయం: 6-30 హైదరాబాద్ ఎ రిలే; 7-45 సమాప్తి.

49.05 మీ (6120 కిలో సై)

8-00 హై.ఎ.రిలే; 9.00 సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. రిలే; 1-00 వాతావరణ సూచన, ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి వయొలిన్; 2.30 సమాప్తి.

3-30 హై. ఎ రిలే, 4-00 సమాప్తి.

60.12 మీ (4949 కిలో సై)

సాయంత్రం: 6-00 హై ఎ రిలే; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 పసంగం (మ. రి.); 7.45 హై. ఎ. రిలే; 8-00 రాగలక్షణం; 8.10 హై. ఎ. రిలే; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9-25 వివిధ సంగీతము, 9-30 హై. ఎ.రిలే, 11.05 సమాప్తం-జనగణమన.

మద్రాస్-బి

311.8 మీ. (1420 కిలో సై)
40.93 మీ (7330 కిలో సై)

ఉదయము: 6.40 ఆం. వా; 6.45 మంగళగానం; 7.00 తె. వా; 7-15 సుప్రభాతం; 7-30 మ. ఎ. రిలే; 8.00 ఆం. వా; 8-15 సమాప్తి.

211.8 మీ. (1420 కిలో సై)
41.90 మీ. (7160 కిలో సై)
211.8 మీ. (1420 కిలో సై)
60.93 మీ. (4920 కిలో సై)

సాయంత్రం 5-30 [illegible] సంగీతం; 6-00 ఆం. వా; 6.05 ప్రాంతీయ [illegible]; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; (అంశం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 [illegible] అయ్యర్; 7.00 తె. వా; 7.15 సంగీతమాల; 7-30 ఉదిరి ఇన్సులర్: నాటిక (తమిళం): 8 00 మ. ఎ. రిలే; 8-30 [illegible] ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9-40 [illegible] సంగీతం; 9 45 [illegible] సంగీతం; 11.00 ఆం. వా; 11-05 సమాప్తి-జనగణమన.

నెల్లూరు కమ్యూనిస్టుపార్టీ నుండి ముగ్గురి సస్పెన్షన్

కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకి వ్యవహారాలలో క్రమశిక్షణారాహిత్యంగా ప్రవర్తించినందుకు

నెల్లూరు, సెప్టెంబరు 1

ఈ నెల 1 వ తేదీన జరిగిన నెల్లూరు కోఆపరేటివు అర్బన్ బ్యాంకు జనరల్‌బాడీ మీటింగులో, స్వార్థపరులు కొందరితో కలిసి ప్రజా ప్రయోజనాలకు భంగకరంగా కల్లోలం కల్పించిన శ్రీ ఎన్. కాంతారావు, శ్రీ జి. శేషారెడ్డి, శ్రీ వి. మాలకొండయ్యగార్లు క్రమశిక్షణకు భంగకరంగా వ్యవహరించినట్లు నెల్లూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ నిర్ణయించి, వారిని సస్పెండు చేసిందని కార్యదర్శి శ్రీ పరచూరి రామకోటయ్య ప్రకటించారు.

వారి ప్రకటనలో యిలా వుంది:

